

పాదారవిందాలకు పూజా సామగ్రిగా సమర్పించుకున్నారు. యజ్ఞపురుషునికి పూర్ణా హుతి సామగ్రిగా సమర్పించుకున్నారు. స్వలాభం గురించిన స్పృహలేకుండా శ్రీకృష్ణుని ఆనందం కోసం ఏమైనా, ఎంతైనా చేయగలిగారు. సమర్పించగలిగారు. పవిత్రప్రేమలోని పరమానుభవాన్ని సంపూర్ణంగా పొందారు. కాయం ఇతరులనుండి సుఖాన్ని మాత్రమే కోరుకుంటుంది. ప్రేమ తననుండి ఇతరులకు సుఖం అందించా లని తపనపడుతుంది. సర్వం సమర్పించిన గోపికలు శ్రీకృష్ణపరమైన వియోగాన్ని క్షణం కూడా భరించలేకపోయేవారు. సర్వజ్ఞుడు సర్వ రక్షకుడు, మురళీమనోహరుడు అయిన స్వామివారి ఆనందమే తమ ఆనందంగా భావించేవారు. ఆత్మరతికి అవిరోధ మయిన విషయములపైన అనురాగమే వారి భక్తి. ఇది శాండిల్య మహర్షి అభిమతం. 'రతి అంటే అవిచ్ఛిన్నమైన భగవత్ ప్రీతి' అని శ్రీధర వ్యాఖ్యానం. శుద్ధ ఆత్మ స్వరూపంతో రతుడై ఉండడమే ఆత్మరతి. ఆత్మరతిలో నిత్యుడై ఉండడమే మధురభక్తి. మోక్షసామగ్రిలో భక్తి ఉత్తమమైనది. 'భగవద్భక్తి' అంటే పరాత్పరునియందు ఆసక్తి కలిగి వుండడమే. ప్రతి ప్రాణీ ఆత్మపీఠంపైనా, ఆ చిన్మయానంద స్వరూపుడు అధిష్ఠాన దేవునిగా విరాజిల్లుతూ ఉంటాడు. ఆ పరాత్మరునియందు అమితాసక్తితో తన రూపాన్ని భగవంతునితో సంధానం చేసుకోవడమే భక్తి" ఇది శంకరభగవత్పా దుల ఉవాచ. ఉద్దాలక, వశిష్ఠ, శాండిల్యాదులు జ్ఞానులు. కనుకనే, నిరాకార, నిర్గుణ పరబ్రహ్మోపాసనను గురించిన ఆత్మరతియే నిజమైన భక్తిగా ప్రవచించారు. పరమాత్మపరంగా ప్రేమరూపమైన భక్తి లభించితే సర్వం లభించినట్లే. ఈ ప్రేమ వలన ద్వైత్యం అంతర్ధానమై అద్వైత సిద్ధి కలుగుతుంది.

శ్రీకృష్ణుడే పరబ్రహ్మమని, పరమాత్ముడని, అణుమాత్రుడని బ్రహ్మాండమని సగుణ నిర్గుణ స్వరూపుడనీ, భూనభంతరాలలోని ప్రతీ అణువు శ్రీకృష్ణ స్వరూపమేనని మనసుకు అవగతమవుతుంది. సగుణారాధన క్రమక్రమంగా నిర్గుణారాధనకు దారి తీస్తుంది. ఆత్మరతికి దారి తీస్తుంది. పరమాత్మకు చేరువ చేస్తుంది.

మానసిక ధ్యానం ద్వారా సర్వస్వ శరణాగతిని పొందిన గజేంద్రుడు, ఆర్తితో, ఆవేదనతో, భక్తి భావనతో గొంతెత్తిపిలిచిన ద్రౌపదీ, శరణాగతిని పొందిన విభీష ణుడు శ్రీకృష్ణ ప్రేమను పొందగలిగారు. శ్రీరామకరుణను పొందగలిగారు. శ్రీకృష్ణభగ వానుని కోరుకున్న గోపికలు, ప్రాణభయంతో శ్రీకృష్ణుని కాలునిగా భావించి నిరం తరం శ్రీకృష్ణ స్మరణలోనే జీవించిన కంసుడు, వైరభక్తితో శిశుపాలుడు మొదలైన రాజులు, బంధుత్వపరంగా, బాంధవ్య బంధం గల వృషభులూ, యాదవులు, ప్రేమభక్తి తత్పరులైన పరీక్షిన్మహారాజాదులు పరిపూర్ణ భక్తి ప్రపత్తులతో శుక మునీంద్రాదులు శ్రీకృష్ణ పరమాత్మ ప్రేమను పొంది తరించారు. భగవంతుని సాయుజ్యం పొందిన భక్తులు భగవంతుని స్వరూపులే. శ్రీకృష్ణ సాన్నిధ్యం పొందినవాడు శ్రీకృష్ణుడే. కనుకనే భక్తుడు భగవానుడై సంచరిస్తాడు. పరులను పలకరిస్తాడు. కరుణిస్తాడు. కల్యాణమార్గం చూపిస్తాడు. అద్వైత సిద్ధిని ప్రసాదిస్తాడు. నిత్యం శ్రీకృష్ణ స్మరణలోనే ధ్యానంలోనే పునీతులయ్యే పరమభక్తులు, భ్రమర కీటక న్యాయంగా తానుస్మరించే ధ్యానించే రూపాన్నే ధరిస్తారు.

కృష్ణ ప్రేమ దేహసంబంధ ప్రేమ కాదు. ప్రేమ అంటే శృంగారం కాదు. తుచ్ఛమైన వస్తువుల మీద కాక పరమాత్మలో లీనం కావటమే ప్రేమ. ఎల్లకాలం ఎక్కువ తక్కువలు లేకుండా ఉండటమే ప్రేమ. కామం క్షణికం. ప్రేమ శాశ్వతం భగవత్ప్రేమ పునీతం! అందరినీ సమానంగా ప్రేమించాడు శ్రీకృష్ణుడు. ఎవరు ఎప్పుడు ఎక్కడ ఏ రూపంలో కావాలంటే అలా ప్రత్యక్షమయ్యాడు. శ్రీకృష్ణుడు అస్ఖలిత బ్రహ్మచారి. స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం శ్రీకృష్ణుడు. ప్రపంచానికి ప్రేమతత్త్వం బోధించాడు జ్ఞానబోధకుడు, గీతాకారుడు అయిన శ్రీకృష్ణుడు. ●

# శ్రీకృష్ణుడే పరిపూర్ణ ప్రేమావతారుడు!

## - ఆయన అవతారమే ప్రేమా, పరమార్థం బోధించింది!! -

జ్ఞాన పరిపూర్ణులెవరూ, ఆయన్ను చోరుడూ, చారుడూ అనరు. అంగీకరించరు. ప్రేమ అంటే శృంగారం కాదు. పరమాత్మ తనలో ప్రాణిని కలుపుకునేదే ప్రేమ. ఎక్కువ తక్కువలు లేకుండా భేదమును దరికి రాకుండా పరస్పరమూ మోదంగా, హ్లాదంగా ఉండేదాన్ని ప్రేమ అంటారు ప్రేమలో ఆరాధనమున్నది. ఆత్మీయత ఉన్నది అంకిత భావమున్నది. అంతకు మించిన భక్తి ఉన్నది. జ్ఞాన ప్రసన్నత ఉన్నది. కపటమెరుగని కరుణ ఉన్నది. దుష్ట సంహారం చేసినప్పటికీనీ వారికి మోక్షమును ప్రసాదించే ఔదార్యమున్నది.

క్షణికమైనది కామం, శాశ్వతమైనది ప్రేమ. అందర్నీ సమంగా ప్రేమించినవాడు కృష్ణుడొక్కడే. ఆయన అస్ఖలిత బ్రహ్మచారి. స్వచ్ఛమైన ప్రేమకు ఆ కృష్ణుడే ప్రతి రూపం. ప్రపంచానికి ప్రేమతత్త్వం బోధించినదీ కృష్ణుడే. జ్ఞానతత్త్వమును బోధించిన భగవద్గీతాచార్యుడూఆయనే. విష్ణువు ఆయనే జిష్ణువూ ఆయనే. ఈశ్వరుడూ ఆయనే! మునీశ్వరుడూ ఆయనే! గోవు ఆయనే! గోపబాలురూ ఆయనే. గోపికలూ ఆయనే!

భారతంలోగానీ, భాగవతంలోగానీ ఆయన రాధా ప్రేమికుడని చెప్పలేదనీ దక్షిణాది వారికి 'రాధ' అంటే తెలియదనీ అంటారు. అది అసత్యం. రాధ మేనత్తయని అంటారు. అది అంతకన్నా అసత్యం. కల్పితం. నా చిన్నతనంలో **'సీతాపతే రామ, రాధాపతే కృష్ణ శ్రీ రుక్మిణీ సత్యభామాపతే'**యని పాడేవారు

**రాధా సమేతా కృష్ణా యని పాడుతూ నందకుమారా! నవనీత చోరా బృందావనానంద నందకుమారా-** అని ఆ బాలగోపాలమూ పాడేవారు. నవనీత చోరా అంటే వెన్న దొంగిలించేవాడని అంటారు. గోపికల ఇళ్ళలో దూరి వెన్నను దొంగిలించేవాడనీ, తోటిగోపాలురుకు పంచిపెట్టే నవనీత చోరుడనీ అంటారు. ఆయనకు వెన్నను దొంగిలించే ఖర్మమే మున్నది. వ్రేపల్లెలోని నందయశోదలకు వేలకొలదీ గోవులున్నాయ్.

వెన్న అంటే ఇక్కడి అర్థం. మృదువైన మధురమైన మనసు. ఆ మనసులను ఆయన దోచుకుని, తన వారికందరికీ పంచేవాడు. అందుకే ఆయన్ను, మానస చోరుడన్నారు.

కృష్ణునకు అష్టభార్యలూ, పదహారువేల మంది స్త్రీలను నరకుని చెరనుండీ విడిపించి వలచాడంటారు. అందరిలోనూ ఉంటూ, అందరి మధ్యన ఉంటూ అందరి మనసుల్లోనూ ఆహ్లాదం నింపేవాడు. అష్టపదుల్లో ఈ 'రాసలీల'ను గురించి వ్రాసిన జయదేవుడు-

**'అంగనా అంగనా అంతరే మాధవం మాధవం మాధవం అంతరే అంగనా'**

అని వర్ణించారు. జయదేవుడు, నారాయణ తీర్థులు, చైతన్య మహాప్రభు, ప్రభుదాసు లెంతగానో కృష్ణుణ్ణి ప్రేమిస్తూ, ఆరాధించారు. వారు కృష్ణునితోబాటు రాధాదేవినే ఆరాధించారు. కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ద్వారా వారు రాధాకృష్ణులనే ప్రేమైక తత్త్వాన్ని ప్రపంచమంతటా చాటారు. చాటుతున్నారు. రాధను రాధగా, రాసేశ్వరిగా, కృష్ణప్రాణాధిదేవతగా ఆరాధిస్తారు. మహాభారత, మహాభాగవత గ్రంథాల్లో రాధాదేవి ప్రస్తావన లేనప్పటికీనీ బ్రహ్మవైవర్త పురాణంలోని 48వ అధ్యాయం దేవీభాగవతంలోని తొమ్మిదవ స్కంధంలోనూ రాధాదేవి ప్రస్తావనం ఎక్కువగా వస్తుంది.

పరమేశ్వరుడు పార్వతీదేవితో రాధను గురించి ప్రస్తావిస్తూ, తన యిష్టదైవమైన శ్రీకృష్ణుని అర్ధాంగి రాధయని వివరిస్తాడు. పూర్వం బృందావనంలోని రాస మండలంలో శతశృంగ పర్వతమ్మీద రత్నసింహాసనముపై శ్రీకృష్ణపరమాత్మ కూర్చుని సంతోష మనస్కుడై, రెండు రూపాలుగా విడిపోయాడు. ఆయన స్వేచ్ఛానువర్తనుడు

కదా ఆయనకు సాధ్యం కానిదేఁవీ లేదు. అలా విడిపోయిన రెండు రూపాల్లో కుడి రూపం శ్రీకృష్ణుడిగాను, ఎడమరూపం రాధగానూ రూపములు చెంది యుండిరి. ఆ రాధాదేవి రూపం వర్ణించనలవి కానిదై ఉన్నది. రత్నాభరణాలను ధరించి, బంగారు వన్నెగల వస్త్రాలను ధరించి, ఓ అద్భుతమైన రత్నసింహాసనంపై ఆసీనురాలైంది. ఆమె శరీరం బంగారు వన్నెలనీనుతున్నది. చక్కని పలువరస కల్గిన రాధ చిరునగవులు చిందిస్తూన్నపుడు ముత్యాల సరములు ముప్పిడియై ఉన్నట్టున్నది. శరత్కాల చంద్రుని వంటి మోము, మాలతీ పుష్పమాలతో చుట్టి ఉన్న శిరఃకేశముల సొంపు, ఉదయాస్తపు సూర్యబింబము సింధూర ఛాయలో ఉన్నట్టు రత్నముల మాల ధరించి, నిగనిగలాడే ధవళకాంతులతో ఉన్న రాధాదేవిని చూచి కృష్ణుడూ, నీలమేఘచ్ఛాయలో నిగనిగలాడుతూ, కనులవిందైన కంఠాభరణములూ, శిరమున నెమలి పింఛము, మురళీధరుని మోహన రూపం గల కృష్ణుని చూచి రాధా పరస్పరానందపరవశులై, ప్రకృతీ పురుషుల్లా, ఒకటికొకటి అల్లుకున్నలతల్లా బిగి కౌగిలి నుండటం చూచి, చంద్రుడే మబ్బులమాటకు వెళ్ళినా, రాధాకృష్ణుల తెలుపు, నీలకాంతుల సంగమం చూచి వనచరములంతా వసంతగానం పాడి నర్తించినట్టి ఆత్మానందం పొందాయి. జగతి ప్రగతికి మూలస్వరూపులైన వారిరువురూ ప్రాణశక్తికీ, మనోశక్తికీ సంగమమైన చరాచర శక్తుల జీవములు. ఆ రెండు శక్తులలీనము రాధికాదేవియని చెప్పాలి. దేవీ భాగవతంలో **శ్రీరాధయై నమః స్వాహా** అని మంత్రంగా మననం చేయాలని, చతుర్విధ పురుషార్థములను చేకూర్చే శక్తి, కోరికలను తీర్చగల చింతామణి. ఆ మంత్రానికి సాటిలేదు. ఆ మంత్రశక్తిని ఎవరూ అంచనా వేయలేరు. గోలోకములో రాసమండలంలో శ్రీకృష్ణ పరమాత్మ మూల మహాదేవి నుంచీ ఈ మంత్రోపదేశాన్ని గ్రహించారు. కృష్ణుడు విష్ణువుకు, విష్ణువు బ్రహ్మకు, బ్రహ్మ విరాట్పురుషునికీ ఆయన ధర్ముడికీ ఈ మంత్రోపాసన చేసారు. ●



# రాధ ఎంత అందాల రాశియో అంతటి ఆరాధనా రాశి రాధాదేవి.

**'రా'** అనే అక్షరం పలికినవాడు అత్యంతమైన, అనంతమైన ముక్తిని పొందుతాడు 'ధ' అనే అక్షరం కలిపి పలికినవాడు శ్రీహరి ఉన్న వైకుంఠానికి ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేరుకుంటాడు. మాకాలంలో పాడి పరవశించిన స్తోత్రస్తుతి రెండు యుగాల సంధీకృతమైనది. **సీతాపతే రామ! రాధాపతే కృష్ణ, శ్రీ రుక్మిణీ సత్యభామా పతే** ఎంత సుందర, సుమధుర, సుధానురస వందన గీతం.

రాధాదేవిని అర్చించకుండా శ్రీకృష్ణపరమాత్మను అర్చించటానికి ఎవరికీ అధికారం లేదు. కనుక విధిగా రాధార్చన చేయాలి. రాధాదేవి శ్రీకృష్ణుడికి ప్రాణధి దేవత. అతడికి రాధ నిత్యం రాసేశ్వరి. సకల కామాలను రాధిస్తుంది. అంటే తొలగిస్తుంది. కనుక ఆమెను రాధ అన్నారు. సామవేద అనుసారం రాధామంత్రాన్ని ధ్యానం చెయ్యాల్సి ఉంటుంది. ఇక రాధామాత ఎలా ఉంటుంది అని అంటే ఆమె వదనం శరత్‌చంద్ర సమానం. కోటిచంద్రుల కాంతిని వెదజల్లుతుంటుంది. కళ్ళు శరత్కాలంలో వికసించే చంద్రికలుగా అలరారుతుంటుంది. ఎప్పుడూ పన్నెండేళ్ల వయస్సుతోనే రాధ కనిపిస్తుంటుంది.

## రాధకు భక్తులను అనుగ్రహించే మనసుంది!

భక్తులను అనుగ్రహించటానికి ఎల్లవేళలా ఆమె ఆరాటపడుతుంది. మల్లికా మాలతీ మాలికలు తురిమిన కేశపాశం, పూల తీగలాంటి సుకుమార శరీరంతో ఎప్పుడూ రాసమండలం మధ్యలో ఆమె ఉంటుంది. వరదహస్తం. అభయహస్తంతో శాంతి స్వరూపంతో కరగిపోని యౌవనంతో ఉంటుంది. రత్నసింహాసనం మీద ఆమె కూర్చొని ఉంటుంది. వేదాలలో పేర్కొన్న పరమేశ్వరి ఈ రాధికాదేవే. రాధికామాతను ధ్యానించి సాలగ్రామంలో కానీ, కలశంలో కానీ, అష్టదళ యంత్రంలో కానీ రాధా దేవిని స్థాపించి భక్తులు పూజించాలి. ఆ తరువాతనే దేవతలను ఆవాహన చేసి, భూషణాదులను సమర్పించాలి. మూల మంత్రోచ్ఛారణతోనే ఇవన్నీ చెయ్యాలి. ఇలా శాస్త్రోక్తంగా రాధామాతను గంధాదులతో, దేవోపచార, రాజోపచారాలతో అర్చించాలి. ఇలా అర్చన చేశాక సహస్ర నామార్చన చేయాలి. అలా రాధా మాతను అర్చించాలని దేవీ భాగవతం వివరిస్తోంది. శ్రీకృష్ణుడికి, రాధకు భేదం లేదని రాధను అర్చించనిదే కృష్ణుడి అర్చనకు అధికారం లేదని, అసలు జగత్తుకంతా మూలస్వరూపిణి రాధామాతేనని ఆమెను మూలమంత్రంతో అర్చిస్తే, తప్ప అర్చన ఫలవంతం కాదని దేవీభాగవతం రాధామాతను గురించిన విషయాలను వివరిస్తోంది.

రాధాదేవి ప్రకృతి శక్తి. సీతాదేవిలా ఆమె అయోనిజ. శ్రీకృష్ణుడు ఆనందశక్తిని తన ఛాయగా మార్చి జగత్కల్యాణం కోసం ఆమెతో రాసకేళి జరిపాడు. జీవకోటిని బ్రహ్మానంద సాగరంలో ముంచి తరింపచేశారు. ఈమెను గురించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి. రాధాదేవి మాయా స్వరూపిణి. శరీరం గోచరించడం, అదృశ్యం కావడం ఆమె సంకల్పంతోనే జరుగుతుంది. ఆమె పన్నెండు సంవత్సరాలు వచ్చేవరకు పెరిగి, ఆ తర్వాత పెరగడం మానేసింది. ఆమె జన్మించడం కూడా విచిత్రమే. రెండేళ్ల బాలికగా భూమిపైకి దిగి వచ్చింది. రాధ అంటే గోలోకంలో ఉండే పరమాత్మ యొక్క శక్తి అని, రాధన అంటే పూజ అని, రాధనము అంటే సంతోషమని, తృప్తి అని, రాధాదేవిని ఆరాధనామూర్తిగా నిర్వచిస్తారు పండితులు. పరమాత్మ కోసం పరితపించే ప్రతిభక్త హృదయంలో రాధాతత్త్వం దాగి ఉందని చెబుతారు.



ప్రకృతిలోని ప్రతి ఆకృతి కృష్ణుడే రాధకి, గోపికలందరిలోనూ రాధే కానవచ్చింది కృష్ణ పరమాత్మకి. వారిరువురిలో భేదమే లేదు. తనువులు వేరుగాని తలపువలపుల్లో ఒక్కరే!

కృతయుగానికి ముందు సుచంద్రుడు, కళావతి అనే దంపతులు ఉండేవారు. వారికి మేనక, రత్నమాల అని ఇద్దరు కుమార్తెలు. మేనకను హిమవంతునికి ఇచ్చి పెళ్లి చేశారు. రత్నమాల త్రేతాయుగం వరకు వేచివుండి జనకమహారాజును పెళ్లి చేసుకుంది. ఇన్ని యుగాలు జీవించి ఉన్న సుచంద్రుడు బ్రహ్మకోసం తపస్సు చేసి మోక్షం కోరుకున్నాడు. 'ఏ లోకానికైనా ఇద్దరం కలిసి వెళ్లాల్సిందే' అని సుచంద్రుని భార్య కళావతి షరతు పెట్టింది. అందుకు బ్రహ్మ 'ద్వాపరయుగంలో వీరిద్దరూ రాధాదేవికి తల్లిదండ్రులవుతారు. చివరిగా గోలోకధామాన్ని చేరుకుంటారు" అని వరమిచ్చారు. ద్వాపరయుగంలో జలనందనుడనే రాజు యజ్ఞం చేయగా, యజ్ఞకుండం నుంచి కీర్తిద పుట్టింది. సుచంద్రుడు వృషభానునిగా పుట్టి కీర్తిదను వివాహమాడాడు. ఒకనాడు ఆ రాజదంపతులకు రాధాదేవి కలలో కనిపించింది. భాద్రపద శుద్ధ అష్టమి తెల్లవారుజామున అయిదుగంటలకు రావల్ గ్రామంలో తాను ఆకాశం నుంచి దిగివస్తానని, ఆ రోజుకు అక్కడకు వచ్చి ఉండమని శెలవిచ్చింది. ఆ ప్రకారమే సుచంద్రుడు, కళావతిలు మంత్రి సేనాసమూహంతో సహా రావల్ చేరుకున్నారు. అందరూ చూస్తుండగా రెండేళ్ళ బాలిక భూమిపైకి దిగి వచ్చింది. ప్రకృతి పులకించి తన ఆనందాన్ని వెల్లడిచేసింది. ఆ సమయంలో ఎన్నో అద్భుతాలు జరిగాయి. మహిమాన్వితయై, దివ్యతేజస్సుతో వెలిగిపోతున్న ఆ బాలికను ఎత్తుకుని, తనివితీరా ముద్దాడుతూ తన రాజ్యాన్ని చేరుకున్నాడు రాజు. వైభవంగా ఉత్సవాలు జరిపించాడు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో అదే ఆనవాయి తీగా రాధమ్మ పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తున్నారు. బర్సానాధామ్, బృందావనం వంటి రాధాకృష్ణ విహారక్షేత్రాలను దర్శించే ధన్యత నాకు దక్కింది. (సశేషం)



# శ్రీ సూర్యనారాయణా మేలుకో!
## సూర్యోదయం కానిదే దినచర్య లేదు.
### -హరి సూర్యనారాయణా మమ్మేలుకో!!-

శ్రీసూర్యనారాయణా! శ్రీమన్నారాయణా! ఉదయం లేవంగనే చూచేది నీ దివ్యదర్శనమేనయ్యా! నువ్వు వస్తున్నావంటేనే సర్వజీవ ప్రకృతీ జీవం పోసుకుంటుంది. ప్రొద్దుతిరుగుడు పూవు నీవంక తిరిగినట్లు సకల జీవరాశులూ జవసత్వాలను పుంజుకుంటాయ్; నీవంకనే జూచి నమస్సుమాంజలి నర్పిస్తాయ్. నవజీవన ప్రదాతవు. ఆరోగ్యప్రదాతవు, ప్రత్యక్షదైవము.

**సప్తాశ్వరథమారూఢం ప్రచండ కశ్యపాత్మజం**
**శ్వేత పద్మధరం దేవం త్వం సూర్యం ప్రణమామ్యహం**
**సర్వదుఃఖోపశాంతాయ। సర్వపాప హరాయచ**
**సర్వ వ్యాధి వినాశాయ। భాస్కరాయనమో నమః**

–సప్తాశ్వరధారుఢడవై నీవు రాగానే జగత్తే భాసిల్లుతుంది భాస్కరా! ఆరోగ్యం ప్రసాదించేదీ నీవే! ఐశ్వర్యాన్నీ ప్రసాదించేదీ నీవే! చీకట్లను చెండాడేదీ నీవే! దుష్టుల దురంతము బాపేదీ నీవే! సూర్యనారాయణా వేదపారాయణా! నిన్ను స్తోత్రించేకదా శ్రీరాముడు సాగరమును అవలీలగా దాటాడు. భగవాన్ కృష్ణుడు గీతను నీకేకదా తొలిగా వివరించాడు. సుకన్య నీ అనుగ్రహంతోనే భర్త కుష్టు వ్యాధిని బాపుకోగలిగింది. నిన్ను అర్థించే కదా సకల లోకవాసులూ వెల్తురును, కాంతులను పొందగలుగుతున్నారు. నీవలనే కదా సాగరజలాలు ఆవిరియై, మేఘాలుగా మారి వర్షాలను కురిపిస్తున్నాయ్. పంటలు పండి జీవులకు ఆహారం కల్గిస్తూన్నవి. శ్రీ సూర్యనారాయణా! వేదపారాయణా! ఆత్మరక్షామణీ! దేశం, ప్రజలూ, అగ్నిగుండాలను సృష్టించి భస్మీపటలం చేస్తున్నారయా! సౌర కాంతి విద్యుత్‌నిస్తుంటే, సౌరాగ్ని శత్రునాశనం చేయాలి. నీ ప్రతి ఉషఃకాలం జగత్తుకుశుభాలను కలిగించాలి. **నమస్తే దివాకరా నమస్తే దినకరా నమో నమః.**

# మానవులందరికీ గొప్ప మిత్రుడు వేదపురుషుడు!
## శ్రీదత్త విజయానంద తీర్థ స్వామీజీవారి అభిభాషణం! -

ఘనం ముఖ్యంగా మిత్రులను సంపాదించవలసివున్నది

శ్రీరామచంద్రుడు వనవాసం చేస్తూండగా రావణుడు మాయోపాయంచే సీతను అపహరించాడు. శ్రీరామలక్ష్మణులు దుఃఖిస్తూ, సీతాణ్వేషణం చేస్తుండగా కబందుడనే ఒక రాక్షసుణ్ణి సంహరించవలసి వచ్చింది. ఆ రాక్షసుణ్ణి సంహరించిన తరువాత అతని కోరిక ప్రకారం ఓ గొయ్యి తీసి దహనం చేసారు. ఆ కబందుడి చిత్రాగ్ని నుండి ఓ దివ్యపురుషుడు బయటకు వచ్చాడు. 'రామా! నీవు సంహరించడంతోనాకు శాపవిమోచనమైంది. రామా! నీవు నీ సోదరుడూ సీతాన్వేషణం చేస్తూన్నారు. ఋష్యాశ్రమములు సందర్శిస్తున్నారు. కానీ ఈ అరణ్యంలో నీకు ఒక మంచి మిత్రుడు లేడు. **మిత్రస్యలాభం** మంచి మిత్రుడూ లేనిదే జీవితం జీవితం కానేకాదు. త్వరలో నీవొకమంచి మిత్రుని సహాయం లభించే మార్గం చెబుతున్నానంటూ శాపవిముక్తుడైన గంధర్వుడు తనకై వచ్చిన విమానంలో స్వర్గానికి వెళ్ళిపోయాడు.

అలాగే ఆ గంధర్వుడన్న ప్రకారం అతనికి సుగ్రీవునితో సఖ్యత ఏర్పడింది. అగ్నిసాక్షిగా మైత్రీ ప్రమాణం చేసారు. సుగ్రీవమైత్రితో, ఆంజనేయుని దూత్యంతో వానరసేనను వెంటనిడుకుని, లంకకు వెళ్లి సీతాపహరణం చేసిన రావణున్ని సపుత్రయుతంగా సంహారం చేసి రాముడు, సీతను విడిపించుకుని వచ్చాడు.

మంచిమిత్రుల స్నేహం చేసి, స్నేహితులను గౌరవిస్తూ, ప్రేమిస్తూ పరస్పర సహకారం పొందమని వేదమే చెప్పిందన్నారు శ్రీ దత్త విజయానంద తీర్థస్వామిజీవారు.

వేదంలో స్నేహం గూర్చి మహోన్నతంగా చెప్పారు. శుశ్రూష కూడా ఒక స్నేహమే!

**యస్తిత్యా సఖివిడగౌం సఖాయం!**
**నతస్య వాచ్చపి యదీగం శృణోత్యలకగీహ బాగో**
**అస్తి శృణోతి నహి ప్రవేద సుకృతస్య పంధామితి**



సద్గురు గణపతి సచ్చిదానంద స్వామి వారితో శ్రీ విజయానందతీర్థస్వామి

పై మంత్రంలోని 'సఖి' శబ్దాన్ని వేద, గురు మిత్ర– అను 3 అర్థాలుగా అన్వయించుకోవాలి. మహాత్ములు స్నేహం చేసి, స్నేహితులను గౌరవిస్తూ వాత్సల్యం చూపేది వేదప్రవచించినదే! వేదపురుషుడు స్నేహం గురించి ఇంకా వివరించాడు. విశ్వాశఘాతకుల్నీ, క్రూర హృదయం, క్రోధమనస్తత్వం కలవాణ్ణి విడిచిపెట్టేయ మన్నది, వేదం విషయంలోను, స్నేహితుడి విషయంలోనూ, సద్గురుడి విషయంలోనూ కృతఘ్ను డైనవాడు ఎన్నటికీ పాపాన్ని మూటకట్టుకుంటాడే కానీ, ఎప్పటికినీ పుణ్యాన్ని సంపాదించలేడు. కృతఘ్నుడై ఎన్ని మంచి పనులు చేసిననూ వాడిని నమ్మరాదు.

ఎంతో సారవంతమైన స్నేహ విషయాన్నీ, దానివలన కలిగే విలువల్నీ 'రామాయణం'లోని ముఖ్యఘట్టాల్నుంచీ వెలికిదీసి, విశ్లేషించి చెప్పిన విజయానంద తీర్థస్వామి వారి వ్యాససారాంశమే ఈ విషయం. సద్గురు సచ్చిదానంద గణపతీ స్వాములవారు. సద్గుణ సంపన్నునినే ఉత్తరాధికారిగా తీసుకున్నారు.

కర్నూలులో తుంగభద్రా పుష్కరాల కాలంలో నా మిత్రులు శ్రీ టి.జి. వెంకటేశ్ గారితో కలిసి వెళ్లినపుడు శ్రీ దత్త విజయానంద తీర్థస్వాముల వారిని కలుసుకున్నాను. ఉన్న 10 నిముషాలలోనూ వారి వాత్సల్యానుగ్రహం పొందాను. ఇలాటి సద్గుణ సంపన్నులు గణపతి సచ్చిదానందస్వామి వారు శిష్యునిగా ఎన్నుకుని ఉత్తరపీఠాధిపత్యమివ్వడం మన అదృష్టం. ●

# తెలుగు దినపత్రికల పుట్టుక మద్రాసు నగరంలోనే ప్రారంభమైంది!

## దైనిక పత్రికాప్రారంభకుడు ఆరాధ్యుడు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు!!-




ఆంధ్రపత్రిక పట్లనే మన తెలుగువారందరూ కృతజ్ఞతాబద్ధులై ఉండాలి! 'ఆంధ్రపత్రిక' వారి 'ఆంధ్రగ్రంథమాల' పుస్తక ప్రచురణ సంస్థ పట్ల, ఆంధ్ర సచిత్రవార పత్రిక పట్ల వారు పెంపు చేసిన సాహిత్య, సార్వతోద్యమం పట్ల సమరస శ్రద్ధ వహించి, తెలుగు సంస్కృతీ సముద్ధరణం చేసిన 'భారతి' పత్రిక పట్ల త్రిలిఙ్గదేశం (త్రిలిఙ్గదేశం అని ఎందుకు వ్రాస్తున్నానంటే శ్రీశైలమల్లన్న లింగం ఉన్న రాయలసీమ, భీమేశ్వరం లింగం ఉన్న ద్రాక్షారామం ఉన్న కోస్తా ఆంధ్రా, కాళేశ్వర శివలింగం ఉన్న తెలంగాణావారూ విడిపోయేట్లున్నారు కాబట్టి) ఆ త్రిలిఙ్గ శబ్దాన్ని వాడడం లేదు.

### ఆనాటి తెలుగు దినపత్రికలు

చెన్నపట్టణం నుంచీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రపత్రిక దినపత్రికను చక్కని తెలుగునుడికారంతో ప్రారంభించారు. వారి తదనన్తరము వారి అల్లుడు శివలెంక శంభుప్రసాద్‌గారు 'ఆంధ్రపత్రిక'ను అదే ఒరవడిలో ఎవ్విధమైన అపభ్రంశపదాలను అశ్లీలతలను లేకుండా నడిపారు. ఇదేక్రమంలో జనాకర్షణీయంగా రామనాథ్ గోయెంకాగారు 'ఆంధ్రప్రభ'ను నార్లవేంకటేశ్వరరావు సంపాదకత్వాన చక్కని పతాక శీర్షికలతో నడిపి, అధికార ప్రతిపక్షాలపై ఘాటైన విమర్శలు చేస్తూ, సాహితీ వైశిష్ట్యాన్నుద్దీపింప చేస్తూ నడిపారు. గోయెంకా గారికి ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి ఇతర దినపత్రిల నెట్‌వర్కు బాగా ఉండటంతో 'ఆంధ్రప్రభ' దినపత్రిక 'ఆంధ్రపత్రిక'కు ఘట్టిపోటీ యిచ్చింది. అయినా శంభు ప్రసాద్‌గారి కుమారుడైన రాధాకృష్ణగారు డీలాపడిపోకుండా తాతగారు, తండ్రి బాణీలోనే **ఆంధ్రపత్రిక**ను తెలుగు ఒరవడికి భిన్నంలేకుండా, అన్యభాషా పదాలు అభూతకల్పనా వార్తలూ, అశ్లీలపదాలు లేకుండా, అమృతాంజనంలో వచ్చే డబ్బును 'ఆంధ్రపత్రిక' మీదనే పెడుతూ నష్టాలకోర్చి పత్రికను నడిపారు. మధ్యలో విజయప్రభ ప్రజాపత్రికలు వచ్చినప్పటికినీ అవి 'మఖ'లో పుట్టి 'పుబ్బ'లో పోయినట్లు పోయాయి. ఆంధ్రరాష్ట్రం విడిపోవడంతో ఈ దినపత్రికలు రాష్ట్రరాజధాని కర్నూలు తరలిపోలేదు గానీ, ఆంధ్రప్రదేశ్ వచ్చేముందు ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ పత్రికలు విజయవాడ, హైదరాబాద్‌లకు రెండు ఎడిషన్లుగా ప్రచురితం కావడం జరిగింది. నార్ల వేంకటేశ్వరరావుగారి సంపాదకత్వంలో విజయవాడ నుండి 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక వెలువడం ఆయన తదుపరి నండూరి రామమోహన్‌రావు గారు సంపాదకత్వంలో సమర్థనీయంగాను నడిచింది.

**'ఈనాడు'** పత్రికోదయం విశాఖపట్నం నుంచీ ప్రారంభమైంది. హైదరాబాద్‌కు మారినన్తరం జిల్లా ఎడిషన్లు ప్రారంభం కావడానికి 'ఈనాడు' శ్రీకారం చుట్టింది. అయితే ఇప్పుడున్న దినపత్రికలన్నీ నిజాలే వ్రాస్తున్నవా- అనేది ప్రశ్న. పెద్ద పత్రికలు ఒక్కో పార్టీని అంటిపెట్టుకుని ఉండడం వలన రాష్ట్రంలో జరిగే వాస్తవాలను వక్రంగా వ్రాస్తూన్నాయనే అపోహ పాఠకుల్లో ఉన్నది. ఒక్కొక్క పత్రిక వక్రభాష్యముల వార్తలు వ్రాస్తూ, వారిలా తిట్టారు, వీరలా తిట్టారని విద్వేషాలను పెంచడమే కాదు. బూతుల పురాణాలను వ్రాస్తూ ఒక్కొక్క పత్రిక వార్తల్ను వక్రకోణాల్లో ప్రచురిస్తూ సర్కులేషను పెంచుకుంటున్నదేగాని వాస్తవాలను తెలియనీయక, పాఠకులను అగమ్యగోచరంలో, అయోమయం సృష్టిస్తున్నారు. కాముకత్వానికీ, స్త్రీల అత్యాచారాల వార్తలకు ప్రాధాన్యమివ్వడంతో సంఘ విద్రోహశక్తి పెరుగుతూన్నది. నాయకుల్లో నియంతృత్వము, కప్పదాటుతనమూ పెరిగిపోయింది. పత్రికల్లోని భాషకూడా గతి తప్పింది. 'దుమ్మాకొట్టారు' అంటున్న అపభ్రంశపదాలు నింపని పత్రికే కనిపించదం లేదు. కొన్ని పత్రికలవారికి న్యూసు (టి.వి.) ఛానల్స్ ఉన్నాయ్. ఇవి సభ్యాసభ్యతలను పాటించకపోవడంలోనూ, క్రయిమ్‌రయిమ్‌లోను, పెద్దలను కించపరిచేవిధంగాను ఉండడంతో యువతపెడదారులు పడుతున్నది. ప్రేమికుల రోజు అంటూ కవ్వించే వార్తలు ప్రచురించడంతో యువతనుంచి వృద్ధుల వరకూ కామకేళివిలాసాలు పెరిగాయి. దీనితో చిన్నా చితకా పిల్లలు సహితము టివి ఛానెల్స్‌కు అంకితమైపోతున్నారు. ఇలా తెలుగు దినపత్రికలు, వార్తలు వాటి ఛానల్సు యొక్క అశ్లీల సీరియల్స్ కుటుంబాల విచ్ఛిత్తికి కారణమవుతున్నాయ్. ●


*Compliments from*


**Sri Krishna Bhat**

***When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala***

**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504

**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

ప్రముఖాంధ్ర పత్రిక సంపాదకులు,
శ్రీ గోటేటి శ్రీరామారావు గారికి,
నమస్కారాలు!

**మీరు పంపిన 'ప్రముఖాంధ్ర' అక్టోబర్ సంచిక అందుకున్నాను. చాలా సంతోషం. త్వరలో ప్రము ఖాంధ్ర 20 సం॥రాల ప్రత్యేక సంచికను వెలువరిస్తు న్నందుకు మీకు అభినందనలు.**

**19 సం॥లుగా ఈ పత్రికను నిర్వహిస్తూ సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అంశాలకు ప్రాధాన్యమిస్తూ విజయవంతంగా కొనసాగిస్తూ అసంఖ్యాకమైన పాఠకుల అభిమానాన్ని చూరగొంటున్న ఈ పత్రికా నిర్వహణ నిపుణత ప్రశంసనీయం.**

**- డా॥ సి. నారాయణ రెడ్డి,**
అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు

# అప్రయత్నంగా లభించేది స్వర్గానికి తెరిచి ఉన్న వాకిలి వంటిది!

## - కానీ స్వధర్మమును వీడుట, కర్తవ్యం మరచుట ధర్మం కాదు!! -




ఎవరి ధర్మాన్ని వారు నిర్వర్తించాలి. అద్దానినే కర్తవ్య నిర్వహణం అంటారు. క్షత్రియులెవరూ ధర్మయుద్ధమునకు వెనుకాడరాదు. ధర్మయుద్ధమునకు మించిన శ్రేయస్కరం మరియొకటి లేదు.

**స్వధర్మమపి చావేక్ష్య న వికంపితు మర్హసి**
**ధర్మార్ధి యుద్ధాచ్ఛేయోఽన్యతే క్షత్రియస్య న విద్యతే**

అర్జునా! స్వధర్మమును బట్టి నీవు భయపడనక్కరలేదు. క్షత్రియునకు ధర్మయుద్ధము శ్రేయస్కరం (ఇక్కడ క్షత్రియులంటే పాలకులుగా అర్ధం చేసుకుందాం. మనకు పాలకులనేవారిలో క్షత్రియులనే వారులేరు. లౌకికమంటూ వృత్తివర్ణాలవారిని కులమంటూ గుణకర్మభాగులను కులప్రాంత ద్వేషాలతో ప్రజా స్వామ్య దేశమును భ్రష్టుపట్టించింది. రాష్ట్రపాలనలో ఒక్కడంటే ఒక్కడు క్షాత్ర ధర్మమెరిగిన క్షత్రియుడు లేడు. నాకే పదవులూ, ప్రధాన మంత్రి పదవీ వలదని, ఓ దొరసానమ్మ సర్వాధికారాలను చేబట్టి, అధర్మవర్తనంగా రాజ్యం చేస్తున్ననూ, ఇదేంవి నిర్ణయములని అడిగినవాడు లేడు. రాష్ట్రాన్ని అడ్డంగా కోస్తున్నప్పటికినీ ఒక్కడంటే ఒక్క మగాడు అడ్డుకోడు. మేధావులంతా స్వర్గానికో వలస దేశాలకో పోయారు. మేడమ్ మేడమ్ అంటూ ధమ్‌డమ్ డప్పులు కొడ్తున్నవారున్నారు. కొందరు గుడులూ గోపురాలు కూడా కడుతున్నారు. కొందరు కొందలమంది మోముకందగడ్డయినప్పటికినీ, గుటకలేస్తూ శోకాన్ని దిగమ్రింగుకుంటున్నారు. అందులకే (అడ్మినిస్ట్రేషన్) అధికారసూత్రాల దర్శినిగా, ఆత్మపరిశీలనా నిఘంటువుగా భావించిన **భగవద్గీత** యొక్క సాంఖ్య యోగాన్ని సందర్భోచితంగా చెప్పవలసివచ్చింది. శకునిలూ, శల్యుల్లాపని చేస్తున్న మన ప్రజానాయకులు సాంఖ్యయోగాన్ని స్మరణచేసుకోవలసియున్నది. కృష్ణున్ని మించిన అడ్మినిస్ట్రేటర్ లేడు. మగసిరిగల రాజ్యధర్మాన్ని ఉపదేశించిన గొప్ప వ్యక్తి చెప్పిన కొద్ది శ్లోకములు, వాటి సారాంశాన్నీ ప్రస్తుత పరిస్థితులకు అన్వయించేట్లు నాకు తెలిసిన విధంగా వివరిస్తున్నాను)

**యాదృచ్ఛయో చోపన్నం! స్వర్గద్వార యపావృతం**
**పార్ధ లభంతే యుద్ధమీదృశమ్**

–అనుకోకుండా (యాదృచ్ఛికంగా) తటస్థించిన ఇట్టి యుద్ధం అదృష్టవంతులైన క్షత్రియులకే లభిస్తుంది. ఇది అప్రయత్నంగా తెరచిన స్వర్గద్వారం వంటిది అన్నాడా కృష్ణభగవానుడు.

(ఇక్కడ ఈ అదృష్టాన్ని దొరసానమ్మకు అన్వయించవచ్చు. నూరుకోట్లమంది హిందూ జనాభాలో ఎవరికీ లభించని అదృష్టం ఆ దొరసానమ్మకు లభించింది. బ్రతిమాలి బామాలి ఆయమ్మను అధిష్టాన సింహాసనం ఎక్కిస్తే, తక్కిన వారందర్నీ గొర్రె పిల్లలూ, మేకపిల్లలుగా చూస్తూ, ఇన్ని పదవులు పారపోసింది. పిరికివాళ్లను చేసింది)

**అధచేత్యమియం ధర్మం సంగ్రామం న కరిష్యపి**
**తధః స్వధర్మం కీర్తించ హిత్యా పాపయవాప్స్యసి**

–అర్జునా ఈ యద్ధము నీకు ధర్మబద్ధమైనది. ఒకవేళ నీవు యుద్ధము చేయకున్నచో, నీ స్వధర్మము (కర్తవ్యము) నుండి పారిపోయిన పిరికిపందవవుతావు. దానివలన కీర్తిని కోల్పోయెదవు. అదే గాక పాపము చేసినవాడవవుతావు.

**అకీర్తిం చాపి భూతాని కథ యిష్యంతి**
**సంభావితస్య చా కీర్తిః మరణాదతి రిచ్యతే**

–ప్రజలందరూ నీ అపకీర్తిని (అసమర్ధతను) చిరకాలము వఱకూ చిలవలు పలవలుగా చెప్పుకుంటారు. అభిమానం కలమనిషికి అపకీర్తి మరణముకన్ననూ దారుణమైనది. అని సాంఖ్యయోగంలో శ్రీకృష్ణభగవానుడు అర్జునునుద్దేశించి సకల జనులకూ చెప్పాడు. (భారతపౌరులకు, ముఖ్యంగా ఆంధ్ర నాయకులు ఈ హితైషవాక్కులు అర్ధమవు తాయనుకుంటాను. వేఱుకుంపట్లు పెట్టుకోవడం ఒకటి, కౌరవుల్లా తమ ఐక్యతనూ, నాశనాన్నీ కోరుకోవడం ఒకటి. మేడమ్ మేడమ్ అంటూ తమ తమ తలలను తామే నరుక్కోవడం మరో తప్పు. దేశానికి ఆ అధినాయక కుటుంబం ఏ త్యాగాలూ చేయలేదు. కాకపోగా, ఆంధ్రులకు వారు చేసిన అన్యాయం ఈ తరాలకు తెలియక పోగా రాబోయే తరాలకు కూడా తెలియనివ్వరు. మనవాళ్ళు దాస్యజీవితమే అప్పగిస్తారు. ●

# బ్రాహ్మణులపై అకాలవైరమెందుకు?

## - ఈనాడు దళితులనే వారందరూ పెద్దపదవుల్లోకి వచ్చారంటే బ్రహ్మజ్ఞానపరులైన బ్రాహ్మణులే కారణం! -

బ్రహ్మజ్ఞానపరుడైన వశిష్టునిపై ద్వేషం పెంచుకున్న సుక్షత్రియరాజు విశ్వామిత్రుడు అనేకవిధములుగా వశిష్టుణ్ణి అవమానించాడు. దీర్ఘకాలం తపస్సు చేసి, కామక్రోధ మద మాత్సర్యాలను పెంచుకుని అనేక పర్యాయములు తపః ఫలాన్ని పోగొట్టుకున్నాడు. వశిష్టుని శిష్యుడైన సూర్యవంశరాజు త్రివిక్రముణ్ణి స్వర్గానికి పంపిస్తా నని స్వర్గలోకం వరకూ పంపాడు. కానీ అక్కడి దేవతలు క్రిందికి త్రోసివేయడంతో, త్రిశంకుణ్ణి భూమ్యాకాశముల మధ్య 'విశ్వామిత్ర మహర్షీ మహర్షీ యని లబోదిబో అంటున్నపుడూ, విశ్వామిత్రుడు ఆ అవమానం భరించలేక, తన తపస్సునంతా ధారవోసి భూమ్యాకాశముల మధ్య మరో స్వర్గాన్ని సృష్టించి తన తపఃఫలితాన్నంతా వృధా చేసుకున్నాడు. ధర్మపరుల వంశంలో పుట్టిన కార్త వీర్యార్జున చక్రవర్తి జమదగ్ని మహర్షి వధకు కారకుడై పరశురాముని చేతిలో ప్రాణాలు కోల్పోయాడు.

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# అమ్మ అభిమాన పుత్రుడు శ్రీ చక్కా శ్రీమన్నారాయణ



జిల్లెలమూడి అమ్మచే అనుగ్రహింపబడి 'అమ్మ' చేతిముద్ద తిని, ఆ అమ్మ ఆశీస్సులతో అమ్మ సమక్షంలోనే పాణిగ్రహణం చేసుకుని సహధర్మ చారిణితో జిల్లెలమూడిలోనే స్థిరపడిన స్నిగ్ధ ముగ్ధ స్థితప్రజ్ఞుడు శ్రీ చక్కా శ్రీమన్నారాయణుని కలుసుకోవడం ఓ తోడపుట్టినవాణ్ణి కలుసుకున్నంత సంతృప్తి కల్గింది. సత్సంగమనేది సద్గుణహితుల సఖ్యతకు ప్రతీక. 'అమ్మ' దగ్గరకు చేరేవారందరూ అమృత మనస్కులే! అమ్మ అసూయలేని అనసూయమ్మగా అందరి అమ్మగా ఎంతమందికి ఆప్యాయతను పంచిందో, అమ్మభక్తులూ అలాటి అనసూయాత్ములయ్యారు.

ఒకసారి నారదునికి 'ద్వారక' వెళ్ళి ఆ కృష్ణమూర్తి నరకాసురసంహారాన్తరం 16 వేలమంది రాకుమార్తెలను విడిపించి వారందరూ, భక్తితో ఒత్తిడిచేస్తే వారందర్నీ వివాహమాడి, ద్వారకలో పదహారువేల ఆవాసాలు యేర్పరచి, అందకికి సుఖ సంతోషాలను పంచుతున్నాడంటే ఏ విధంగా ఉన్నాడో చూద్దామని వెళ్ళాడు. వెళ్ళి ఒక్కొక్క యింటినే తలుపుకొట్టి చూస్తున్నాడట. ఎవరింటికి వెళ్ళినా ఆ యింటిలో కృష్ణుడుండడం ఎలా సాధ్యమా– యని అచ్చెరువొందాడు. అలా ఆ 'అమ్మ' మహిమ ఏమోగాని ఆయన నిర్మించిన ప్రతీ ఫ్లాట్‌లోనూ అమ్మ పెద్ద ఫోటో పూజామందిరమూ కనిపిస్తాయ్.

ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనేగాక, అటు దేశవిదేశాల్లో జిల్లెలమూడి అమ్మగా పిలువబడే శ్రీ బ్రహ్మాండం అనసూయాదేవి గురించి తెలియనివారు లేరు. శ్రీరాజరాజేశ్వరి అవతారంగా భాసిల్లిన ఆమెకు భక్తులు కోకొల్లలు. అందరినీ ఆ 'అమ్మ' బిడ్డలుగా చూచుకున్నదేగాని అమ్మ వారిని భక్తులుగా చూడలేదు. వారిలో శ్రీ చక్కా శ్రీమన్నారాయణగారొకరు. వారు కృష్ణాజిల్లా సూరంపల్లి గ్రామవాస్తవ్యులు. వయస్సు 49 సంవత్సరాలు. వారు 'అమ్మ'పై గల అనన్యభక్తితో గ్రామంలో వ్యాపారం వదలుకొని జిల్లెలమూడిలో స్థిరనివాసం ఏర్పరచుకుని అమ్మ సేవలోనే తరిస్తున్నారు. శ్రీమన్నారాయణగారు చేసే సేవ నిరుపమానమైనది. అమ్మభక్తులకు జిల్లెలమూడిలో స్థిరనివాసమేర్పరచుకునేందుకు అపార్ట్‌మెంట్ రూపంలో వసతి గృహాలను నిర్మిస్తున్నారు. ఇప్పటివరకూ వారు నిర్మించిన 'శ్రీవిద్యా నిలయం' 'శ్రీహైమానిలయం' అపార్ట్‌మెంట్ వసతిగృహాలలో ఎందరో సామాన్య గృహస్థులు నివసిస్తూ యథాశక్తిగ అమ్మను సేవించుకునే అవకాశం కల్పిస్తున్నారు. దీనిని వారు వృత్తిగా భావింపక సేవాభావంతో కొనసాగిస్తుండటం విశేషం.



వసతిగృహాలను సామాన్య భక్తులకు అందుబాటులో ఉండేవిధంగా విక్రయిస్తూ అద్దెకిస్తూ ఆ విధంగా అమ్మ భక్తుల కుటుంబాలకు వసతి కల్పిస్తున్నారు. జిల్లెలమూడి అనే ఈ మారుమూల కుగ్రామంలో అద్దెకు ఇచ్చే గృహాలు లేవు. గ్రామస్తులందరూ సన్నకారు చిన్నకారు రైతులు. ఇక ఆ గ్రామంలో వసతిగృహాలు వున్నా అవి ఆశ్రమ సేవకులకు, సిబ్బందికీ, ప్రతిదినం వచ్చిపోయే భక్తులకు మాత్రమే సరిపోవడం లేదు. ఇక్కారణంగా ఈ గ్రామంలో స్థిరనివాసం ఏర్పరచుకుని, అమ్మను సేవించుకునే భక్తులకు వసతిగృహాలు ఎంతగానో ఉపయోగపడతున్నాయి. పై వసతిగృహాలనేగాక నాన్నగారు (అమ్మభర్త) శ్రీ నాగేశ్వరరావు గారి పేరున 'శ్రీనాగేశ్వర నిలయం' అనే ఇంకొక వసతి సముదాయాన్నీ నిర్మిస్తున్నారు.


ఇక శ్రీమన్నారాయణగారి ప్రవృత్తి విషయానికి వస్తే వారు సరళ స్వభావులు, దయార్ద్ర హృదయులు. ఒక విధంగా అజాతశత్రువు అని కూడా అనాలి. వారి సరళ స్వభావంతో తనతో పోట్లాడే వారిని కూడా వారితో కలుపుకుని ముందుకు సాగిపోయే స్నేహతత్త్వం వారిది.

పైగా రోజురోజుకీ పెరిగిపోతున్న అమ్మ భక్తులకు భవిష్యత్తులో ఏ విధమైన ఇబ్బందీ కలుగకుండా ఉండే విధంగా గ్రామంలో ఇంకొక మంచినీటి చెరువును కూడా గ్రామస్థుల సహకారంతో తవ్వించే ప్రయత్నంలో ఉన్నారు. దీనికంతా ప్రధాన కారణం 'అమ్మ' వారి వివాహం జరిపించటం, ఇంటివాణ్ణి చేయడం! ఈ విధంగా అమ్మ సేవలో నిమగ్నమైన శ్రీమన్నారాయణ గారినీ, వారి కుటుంబాన్నీ ఎల్లవేళలా 'అమ్మ' ఆదుకుని, వారికి, వారి కుటుంబ సభ్యులకూ ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ప్రముఖాంధ్ర 'అమ్మ'ను ప్రార్థిస్తున్నది. ●


**13వ పేజీ జవాబు : నల్లి చినస్వామి చెట్టి, డా॥ నల్లి కుప్పస్వామి చెట్టి**

# ఉగ్రనరసింహా, దిగిరావయ్యా!

## అన్నపూర్ణవంటి ఆంధ్రదేశాన్ని పూర్వపు సస్యశ్యామలంగా దిద్దవయ్యా!




ప్రాంతీయ బేధాలు,కులవర్గ కక్షలతో దేశ ప్రగతి దిగజారడమేగాకుండా 2012 నుంచీ అనేక తుఫానులు, వరదల వెల్లువలు వచ్చి పంటలు కుళ్ళిపోయాయి. అరటితోటలు, కొబ్బరితోటలు నేలమట్టమయ్యాయి. వీటన్నిటినీ పట్టించుకోకుండా మట్టిని త్రవ్వి అమ్ముకునే దళారీలు పెరిగారు. శిశుహత్యలు, అపహరణలు, అత్యాచారములు పెరిగిపోయాయి. వావి వరుసలు లేని కామపిశాచత్వం పెరిగింది. ఆడపిల్లల్ని కన్న అతివల్ని ఇంటినుండీ గెంటేయడం, లేదా పుట్టీపుట్టగానే





పెంటకుప్పల్లో పడేయడం, దోపిడీలూ, హత్యలూ, దీనికి తోడు సామాన్యుడు బ్రతక లేని విధంగా, ధరవరులు కూరగాయలలు, బియ్యం,పప్పు దినుసులలు క్రయం చేసుకోలేని పరిస్థితి వచ్చింది. ఆకలి దప్పులకు తాళలేక పిల్లల్ని అమ్ముకుంటున్నారు. వ్యభిచారకూపంలోకి దింపుతున్నారు.

భవిష్యత్కాలంలో 'అమ్మ' స్థానం ఉంటుందా అనేది అస్తవ్యస్తంగా ఉన్నది. నీవు ఉగ్రరూపందాల్చి ఈ హిరణ్యాక్ష, హిరణ్యకశిపులను మట్టుపెట్టకబోతే సర్వమూ మరుభూమిగా మారిపోతుంది!

# వేటూరి ప్రభాకరశాస్త్రి కృషి లేకున్నచో అన్నమయ్య సంకీర్తనా సాహిత్యం మనకందేది కాదు!!-

ప్రతీ ఉదయమునా దినకరోదయమై, ఆ దేదీప్యభాస్కరునకెలా నమస్కరించు కుంటామో అలానే కలియుగ ప్రభువైన వేంకటరమణ వేల్పునిపై వేలకొలది సంకీర్తనము నొనరించిన అన్నమయ్య కీర్తనలను వెలుపలకు తీసి యిచ్చిన వేటూరి ప్రభాకరశాస్త్రిగారిని ప్రతీ ఉదయ సమయం లేచి ప్రాతః స్మరణం చేసుకోవాలి. తాళపత్రాలపై, రాగిరేకులపై ఉన్న అనంతమైన అన్నమయ్య సాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చిన మహానుభావుడాయన.

దక్షిణ భారత సాహిత్యాన్ని రసరమ్యంగా పరిశోధన చేసి, చెదలుపడుతున్న తాళపత్ర సాహిత్యాన్నే కాదు. ఎన్నో ఏళ్ళుగా ఆలయ భాండాగారంలో ఉన్న రాగి రేకులను తీసి వేలకొలదీ ఉన్న సంకీర్తనలను వెలికి తీయించి, ఆ పురాతన తెలుగును పరిష్కరించి ప్రపంచానికి కందించిన ప్రభాకరుడాయన. ఆయనతో పనిచేసిన సచ్చిదా నందంగారు నాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మూత బడిన ఆ భాండాగారంలో తేళ్ళున్నాయో పాములున్నాయో తెలియని భయంకర స్థితి. ప్రభాకర శాస్త్రిగారిచ్చిన ధైర్యము, వారి సాహసమూ మాకు ధైర్యమిచ్చింది. వెలికితీసిన తరువాత ఆ తెలుగును చదవడం, అన్నమయ్య వ్రాసిన ఆ అచ్చ తెలుగు అక్షరాల సారాంశాన్ని అదే భావనతో వ్రాయడ మనేది అతిక్లిష్టమైన పని.



వేటూరి ప్రభాకరశాస్త్రి

శ్రీ ప్రభాకరశాస్త్రి 1888 ఫిబ్రవరి 7, 1950 29 ఆగస్టు మధ్య కాలం నాటివాడు. కృష్ణాజిల్లాలోని దివిసీమలోగల పెదకళ్ళేపల్లిలో 126 సంవత్సరాల క్రితం జన్మించారు. మద్దూరి రామావధానిగారి వద్ద సంస్కృతాంధ్రములు, అద్దేపల్లి సోమనాథశాస్త్రిగారి వద్ద శాస్త్రాలూ అభ్యసించి, 1904 సంవత్సరంలో బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయి నిగా పనిచేసారు. విశేషమేమంటే- పన్నెండవ ఏటనే సంస్కృతంలో కవిత్వం చెప్పారు. చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి గారివద్ద శిష్యరికం చేస్తూ, దేశభక్త కొండా వెంకటప్పయ్య గారింట్లో ఉండేవారు, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారి వద్ద శుశ్రూష చేస్తూ, వారివద్ద అవధానాభ్యాసనం చేయడమే గాకుండా ఆయన రచిస్తున్న పాండవో ద్యోగ విజయాలు నాటకాన్ని చెళ్ళపిళ్లవారు చెబుతూంటే ప్రభాకరశాస్త్రిగారు వ్రాస్తూండే విషయం వింటుంటూ వ్యాసుడు భారతం చెబుతుండగా విఘ్నేశ్వరుడు వ్రాసిన చందము గుర్తుకొచ్చింది. అందుకే ప్రభాకర శాస్త్రిగారు తాను చదువుకున్న చదువంతా చెళ్ళపిళ్ళవారి ప్రభావాలే అంటారు. నిజంగా ఇదెంతటి గురుభక్తి. మద్రాసు చేరుకొని వెస్టుమిషన్ తెలుగు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసారు. అప్పుడే అక్కడే ప్రాచ్య లిఖిత భాండాగారంలో ఉన్న ఎన్నో గ్రంథాలు చదివారు. అనేక ప్రదేశాలు తిరిగారు. అనేక బృహద్గ్రంథములు చదివారు. పరిష్కరించారు. వాటిలో శృంగార శ్రీనాథం' చాటు పద్యమంజరి ప్రబంధ రత్నావళి, రంగనాథరామాయణం, బసవ పురాణం వంటి గ్రంథాలను అనేక జానపద కథలను, రెడ్డి రాజులు, తంజావూరు రాజుల చరిత్ర, ఇక్ష్వాకులు శాతవాహనుల వంటి చరిత్రలను కూడా వెలికిదీసారు.


తాటిచెట్టు ఆంధ్రుల కల్పవృక్షమని నిరూపిస్తూ వ్యాసం రాశారు. 'తెలుగు మెరుగులు' ఆయనకు ఎంతో ఖ్యాతి తెచ్చిన గ్రంథం. మొదటి తెలుగు పదం 'నాగబు' గురించి వెల్లడించినవారు శాస్త్రిగారే! 'నాగ బుద్ధి' అన్న పదంలో చివరి అక్షరం పోయి 'నాగబు' మిగిలిందని ఆయన తేల్చారు.

తాళ్ళపాక అన్నమయ్య జీవితాన్నీ, కృషినీ వెలుగులోకి తేవడం ద్వారా ఆ పద కవితా పితామహునికి తెలుగు నేలంతా ప్రణమిల్లేటట్లు చేసినవారు ప్రభాకరశాస్త్రిగారే! ఇవాళ మనమంతా అన్నమయ్యను వింటున్నామంటే అందుకు కారకుడు ఆయనే.

1933లో ప్రాచ్య లిఖిత భాండాగారం ఉద్యోగం వదలిపెట్టి శాస్త్రిగారు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో తెలుగు పండితులుగా చేరారు. తరువాత అక్కడే ఆంధ్ర శాఖాధ్యక్షులయ్యారు. 'అన్నమాచార్య జీవిత చరిత్రము' పేరుతో తాళ్లపాక చిన తిరువేంగళనాథుడు రచించిన ద్విపద కావ్యానికి ప్రభాకరశాస్త్రిగారు విపులమైన, పరమ ప్రామాణికమైన పీఠిక రాసి, అన్నమయ్య జీవితానికీ, కవిత్వానికీ ఉన్న బంధాన్ని నిరూపించారు. తిరుపతిలో ఉండగానే శాస్త్రిగారు చారిత్రక, కళాత్మక ప్రాముఖ్యం కలిగిన పురావస్తు ప్రదర్శనశాల ఏర్పాటుకు కృషి చేశారు.

ఏనాటికైనా మన భాషలో మనల్ని మనం పరిపాలించుకోగలిగే రోజు వస్తుందని ఆశించిన వారు వేటూరి. కానీ భాషలూ, వాటి మధ్య బంధాలూ, పరిధుల గురించి ఆయన అభిప్రాయాలు గణనీయంగా ఉండేవి. విభిన్న భాషల మధ్య సాన్నిహిత్యం అవసరమన్నారాయన? ఆధునిక ప్రపంచంలో ఒక్క భాషతోనే నెగ్గుకు రావాలను కోవడం, సరికాదన్నది శాస్త్రిగారి అభిప్రాయం. ఇంగ్లీష్, సంస్కృతాల పట్ల ద్వేషం కూడదని, సం స్కృతంపై వ్యతిరేకతతో సమ సంస్కృత భావ పదా లను వాడకుండా మడిగట్టుకోవాలనుకోవడం తగదని శాస్త్రిగారు చెప్పారు. వాక్య నిర్మాణం ఆంగ్ల పద్ధతి లోకి మారిపోయి అదే రూఢీగా నిలిచినప్పుడు దానినే వాడుకలోకి తీసుకోవడంలో తప్పులేదని కూడా అన్నారు. మాండలికాలకు సమ గౌరవం ఉండాలన్నదే ఆయన అభిప్రాయం. వైవిధ్యం నుంచి ఏకత్వాన్ని సాధించాలన్నదే ఆయన సిద్ధాంతం. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రభాకరశాస్త్రిగారి పేరిట ఒక పీఠాన్ని నెలకొల్పి ఆయన పరిశోధనల మీద వెలుగును ప్రసరింప చేసే కార్యక్రమం చేపట్టడం సముచితం. ఆయన 125వ జయంతి సందర్భంగా శాస్త్రిగారి కాంస్య విగ్రహాన్ని వారి స్వగ్రామంలో ప్రతిష్ఠించడం సంతోషం కలిగిస్తోంది. తిరుపతిలో కరుణాకరరెడ్డి వారి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ●

## తెలంగాణావారికన్ని తిట్లు వచ్చునని కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి శుంఠ బుజు చేసారు!




ఆంధ్రావాళ్ళు **'శుంఠ'**లు అన్నారు. ఎంత స్వచ్ఛంగా అచ్చ తెలుగులో ఉచ్ఛరించారో! ఆంధ్రావాళ్ళు అలా కూడా ఉచ్ఛరించలేరు. కె.సి.ఆర్.గానీ, కె.టి.ఆర్.గానీ, హరీష్‌రావుగానీ, ప్రొఫెసరైన కోదండరామ్‌గానీ ఏ నాయకులూ శుంఠ మాట్లాడలేదంటే- వారికా పదం తెలియరాలేదేమో!

భారతదేశంతోపాటు విశ్వదేశాలన్నీ ఆంధ్రావారంటే ఒక్కరే అనుకున్నారు. వారెవ్వరికీ సీమాంధ్రులూ, తెలంగాణా వారనీ రెండు తెలుగుజాతులున్నట్లు తెలియదు. ఈ శుంఠల పోరాటంలోనే ఇది బహిర్గతమైంది.

ముఖ్యమంత్రిగారు సహనపరుడో, అర్థమెరుగని వాడో ఆయనా పట్టించుకో లేదు. ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో ఉంటూ నెలసరి జీతం పుచ్చుకుంటున్న ముఖ్య మంత్రులనే లెఖ్ఖలేని తిట్లుతిడుతున్నా, పత్రికలవారు ఒకటి రెండు సార్లు- వాస్తున్నా టెలివిజన్ ఛానల్సువారు పదేపదే చూస్తున్నా- ఆయన గుర్తించనే లేదు. తిట్లంటే ఆయనకూ ఇష్టమనుకుంటాను.


# వేమూరి బలరాముడు!
# వేల్పుల అనిలుడు!!



స్వాతీ బలరాముడంటే నాకు ప్రత్యేకమైన అభిమానం, అంతకు మించిన వాత్సల్యం, ఆయన స్వయంకృషితో పైకి వచ్చిన వాడు. వ్యాసుడు శుకుణ్ణి అపురూపంగా చూచుకుంటున్నట్టుగా తన్ను విడిచిపోయిన అనిల్‌కుమారుణ్ణి అనేక రూపములుగా కృష్ణునిగా, స్కంధునిగా, శ్రీరామచంద్రునిగా అనుక్షణమూ చూచుకోవడం చాలాకాలంగా చూస్తున్నాను. ఇక్కారణంగానే భద్రగిరీశు రామచంద్రుణ్ణి శ్రీరామ సపరివారంగా తన ఆవాసానికి పిలిపించి, నభూతో నభవిష్యతి అన్నట్టుగా రామదాసు చందంగా, సీతారామకల్యాణం జరిపించడం విని, శుభపత్రిక కని పరవశుణ్ణయ్యాను.

బలరామ్ బహుబలరామ్! స్వయంకృషితో పైకివచ్చిన వాడు. ఔత్సాహితక రచయితల్ను ప్రముఖ రచయితలు కావడానికి దోహదకుడైనాడు. అతని వయస్సేమో నాకు తెలియదు. అతని యశస్సు నెఱుగుదును. ఇక్కడకన్నా అమెరికా సభల్లోనే ఆయన్ను కలుసుకుని తీరిగ్గా మాట్లాడటం జరిగింది. అతని పుట్టినరోజు ఫిబ్రవరి 12యని కర్ణాకర్ణిగా విన్నాను. అతని పుత్రప్రేమ 'స్వాతి' ద్వారానూ ఆయన 'ఖ్యాతి' ఎదుగుదలనూ గ్రహించాను. హితము కోరడమే నా అభిమతము గాన బలరామ్‌ను బహుబలరామ్‌గా అభినందిస్తూ ఆ చంద్రతారార్క ఆయురారోగ్య ఐశ్వర్యములు బలరామ్‌కు కలుగాలని విశ్వపతిని ప్రార్థిస్తూ అతని పుత్రప్రేమ విశిష్టతను విశ్లేషిస్తున్నాను.

నాన్న ఒడి నయగారపు ఒడి
అంతరంగపు ఒడినందు 'అమ్మ'
ప్రేమను కమ్మగా చూపె వ్యాసుండు
సామాన్యుడా ఆయన అతిరథుడు!
అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుని
అంతరంగమును 'స్వాతి'శయములేక
అక్షర తల్లిని లోకరక్షకంబు చేసిన,
నేకపుత్రుడా శుకుని వాత్సల్యమౌదల
నిలుపుకుని వేదన ననుభవించుటా
వ్యాసుని కైన తప్పలేదె! పుత్రవాత్సల్య
గరిమ ఎంతటెంతటి గరిష్టమైనదో కదా!



అనిలుని
స్మరించినగాన
ఆత్మకుదుటపడదు
హృదిని కుదుట
పరుచుట
సాధ్యమా-
ఎంతటి బలదర్ప
బలరామునికైనా
అనిలుడాత్మ
భవుడదని
అధికహారకులెరుగు!
నేను ఎరుగుదు! నా మేను ఎరుగు
విజ్ఞత, సరళత సద్బుద్ధి,
సుజ్ఞానం ధర్మచింతన మేళ
వించి భద్రగిరి రఘురాముని
సపరివారంగా రావించి
సీతారామ కల్యాణం' జరిపించి
ధన్యత నొందిన వేమూరి బలరామునికి
వేయి ద్వయహస్తాలుగల సహస్రశీర్ష
విరాట్పురుషుడు శతాధిక వర్షహర్షములిచ్చి,
ఐశ్వర్యములిచ్చి, హలాయుధుని బల
మొసంగుగాక- యని దీవెనలందచేస్తుంటి
మన్ను తిన్నావని యశోదలిగిందని
మిన్నుమన్నుల్లో ఉండేవాడని ఎరుకలేదంట
వేయి చేతులనిడని వేమూరి ఎరుకైనాడు
బలరాము కన్నుల ఇలవేలుపంట! హలధరు
సుతుడనిలుడై హత్తుకున్నాడు!
వేదాలు వివరించిన వేదవ్యాసుడు కూడా
సుకుమార- ఏక కుమారు శుకుణ్ణి విడలేడట
వేమూరు వేల్పునిటు నెట్లు మరువంగలడె
వేలకోట్ల వేల్పుల్లో తన వేల్పుడనిలున్నాడని
తలపోస్తున్నాడు వేమూరి తలపని క్షణమెద్ది
తనువుకన్న తపన శాశ్వతమన్న
రాముడిలో శ్యాములిడిలో అనిలుడున్నాడు
భద్రగిరుడి బంధితుడయ్యాడనో
భద్రగిరి రాముణ్ణే తెచ్చి కల్యాణం చేసేనట
భద్రగిరీశా! భద్రంగా నిలునిల్పు
బలరాముని తపఃఫలః ఆనంద భాసంగము.













# తీయని వెన్నెల రేయా ఓ రసపాయి నటనమే బ్రతుకోయా!

## - నర్తించిన అంజలీదేవి ఇంద్రసభలో నాట్యం చేయడానికి వెళ్ళిపోయిందా?-

## అందాల ఊహల స్వప్న సుందరి - ఆరాధింపబడిన సీతమ్మ తల్లి

ఊగేపూలలోనా మునుసాగే అలలోనా చెలరేగే గాలిలో – నా కాలిమువ్వలలోనా– నటనమే బ్రతుకోయా– ఎంత చక్కగా సముద్రాల సీనియర్‌గారు – పెదాలపై పల్లవింపచేసారు. –ఇదంతా ఘంటసాల బలరామయ్య అంజలి బాలరాజు చిత్రంలో హొయలు హొయలుగా చిత్రీకరించారు. అప్పట్నుంచి ఆమె తెలుగు తమిళ చలన చిత్రరంగానికి అప్సరకన్యయై పోయింది. ఆ తరువాత ఎన్ని అప్సరస పాత్రలో గొల్లభామలో అనేక అందాల భామయై పోయింది. ఆ 'బాలరాజు'లోనే ఈ 'అ–అం'లు అక్కినేని అంజలిదేవిలు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తరువాత సువర్ణ సుందరి, స్వప్నసుందరి, అనార్కలీ, ఇలా ఎన్నెని చెప్పాలి. వందలచిత్రాల్లో ఈ వందితమైన జంట రాణించింది. చివరకు చిత్తజల్లు పుల్లయ్య దర్శకత్వంలోని 'లవకుశ' చిత్రంలో **సీతమ్మతల్లి**గా కోట్లాది మనఃఫలకాలపై నిలిచిపోయింది. ఆ అ– అం లంటే నాకెంతో ఇష్టం. అంజలీ– ఆదినారాయణలు నా పాలిట ప్రేమ రూపాలు, ఒకరు స్వరాభినయలైతే, మరొకరు నాద స్వరబ్రహ్మలు.

'అమెరికా' నుంచీ వచ్చునపుడు గానీ వెళ్ళునపుడు గానీ మా భార్యాభర్తలతో ఆమె కూడా ప్రయాణించింది. శక్తిలేకపోయినా నా అమృతోత్సవంలో వచ్చి పాలుగొని ఆశీర్వదించిన 'అమ్మ' సీతమ్మ. చిత్రసీమల్లో ఎందరు సీతమ్మ పాత్రలు ధరించినప్పటికినీ ఆమె సీతమ్మ తల్లిగా విఖ్యాతమైంది.

తెలుగు, తమిళ హిందీ చిత్రసీమ ఉన్నంతవరకూ ఆమె చిత్రసీమలో సీతమ్మగానే పాత్రలో నిలిచి పోతుంది. అంజలీ– ఆదినారాయణరావు దంపతులు ఎన్నో చిరస్మరణీయమైన చిత్రాల్లో నిలిచిపోయారు. వారిరువుర్నీ బ్రహ్మదేవుడు తనవెంట పాడి పరవశింపచేయడానికి ఆదినారాయణరావుని తీసుకుని పోయాడు. నాట్యంలో మురిపింప చేయడానికి అంజలిని తీసుకుని వెళ్ళాడు.

మరొక 13 ఏండ్లు బ్రతికుంటే 100 ఏండ్లు నిండి అంజలి సీతమ్మ శతంజీవి అయ్యేది. ●



# భాషలోని తొలి అక్షరం 'అ' సెలవు తీసుకున్నది! 'అం' అనే ఆఖరి అక్షరం కొద్దిరోజుల క్రితం సెలవు తీసుకున్నది!

## -బ్రహ్మయ్యా నీవెంత హొంతకారివయ్యా... ఎటువంటి దగా చేస్తివయ్యా



**భా**షలోని తొలి అక్షరం 'అ' సెలవు తీసుకున్నది! (అక్కినేని)
**'అం'** అనే ఆఖరి అక్షరం కొద్దిరోజుల క్రితం సెలవు తీసుకున్నది! (అంజలి)
-బ్రహ్మయ్యా నీవెంత హొంతకారివయ్యా... ఎటువంటి దగా చేస్తివయ్యా;-

**ఒ**క్క తొమ్మిదేళ్ళుంటే 'అక్కినేని' నూరేండ్లు పూర్తి చేసుకొనేవాడు. వందేళ్ళ చలనచిత్ర రంగానికి వందేళ్ల శతంజీవి అయ్యేవాడు. బ్రహ్మయా నీవు తొందరపడ్డావు. అక్కినేనిని 91 సం॥ములు చేతికర్ర లేకుండా, చిరునవ్వులతో చకచకా నడిచే చక్కని చుక్కను తీసుకుని పోయావు కదయ్యా! అశ్లీలత లేని పాత్రలు ధరించి, అందరినీ అచ్చెరువొందించిన అందాలరాముణ్ణి తీసుకుని పోయావయ్యా! పల్నాటియుద్ధంలో బాలచంద్రుణ్ణి తీసుకొని పోయావయ్యా. అక్కినేని ఎక్కలేని మెట్లుండవని అభివర్ణించిన నేను దగాపడ్డాను. నా మనస్సుని వచస్సును దగా చేసావు. ఎవరూ ఊహించని, ఊహించలేని మెట్లపై నెక్కించి తీసుకుని పోయావు. వందేళ్ళుండాలని నేనన్నాను. వందేళ్ళుంటానని అక్కినేని స్వయంగా అంటూ, సినిమాలో నటిస్తూనే ఉంటానని బాసచేసి, ఇంట్లోనే ఎవరికీ చెప్పకుండా శ్వాసను తీసుకునిపోయి మా విశ్వాసాన్ని మంటకలిపావు కదా బ్రహ్మయ్యా! నీకు గుడులు ఉన్నా పూజ లేకుండా ఉన్నావు. కానీ మా అక్కినేనికి గుడులు లేకపోయినా, కోట్లాదిమంది తమ తమ హృదయాల్లో గుడి కట్టుకుని పూజిస్తున్నారయ్యా! తమ హృదయ కుహరంలో 'ప్రేమనగర్'లు కట్టారు. **ప్రేమకు పట్టాభిషేకం** చేసి 'ప్రేమాభిషేకం' చేస్తున్నారు. అట్టి అక్కినేని నాగేశ్వరరావుకు మరణం లేదని, నేను విశ్వసిస్తున్నాను. వెయ్యేళ్లు, వేలకొలదీ హృదయాల్లో చెరగని స్థానంలో ఉంటాడనుకున్నా. అయితే నాకున్నది ఒకటే అనుమానం, చిత్రరంగంలో మిణుగుల్లా మిళుక్కు మిళిక్కుమనే తెలుగు 'అ'క్షఱ వెలుగును తీసుకు వెళ్ళిపోయావు. 'సీతారామజననం'లో జన్మించిన శ్రీరాముడు వెళ్ళిపోయినా, వాల్మీకి వంటి ఋషివరణ్యేని పాత్రలో ఉంటాడు. కవికి మరణం లేదన్నట్టు నటసామ్రాట్‌కూ మరణం లేదు. విరాట్పురుషునిలో కలిసిపోయిన నటనా రసరాట్టాయన, అందుకే నీకు మరణం లేదు. నీవు మరణించావని విశ్వసించను. నీ శుక్లశోణిత అంకురముల వంశమును నిలువెత్తున నిలిపి వెళ్ళావుకదా! వారిలో అక్కినేనిని చూసుకుంటాం. ఆయన స్మృతులను నెమరు వేసుకొంటాం.



కొత్త సంవత్సరం ప్రవేశించి మూడు వారాలయిందో లేదో అప్పుడే ముగ్గురు చిత్రప్రముఖులు... మొన్న ఉదయకిరణ్, నిన్న అంజలీదేవి, నేడు అక్కినేని.. తెలుగువారికి దూరం కావడం అత్యంత విషాదకరం. ఎన్నో చిత్రాల్లో కలిసి నటించిన అంజలీదేవి మరణించిన తొమ్మిది రోజులకే అక్కినేని కన్నుమూయడం బాధాకరం. తెలుగు సినిమా రంగానికి రెండు కళ్ళుగా భాసిల్లిన ఎన్టీఆర్, ఏయన్నార్ ఇద్దరూ జనవరి నెలల్లోనే మరణించడం చరిత్రలో నిలిచిపోయే దుఃఖ అంశం. జాతీయ స్థాయి వేదికలపై తెలుగు సినిమా ఉనికి, తెలుగువారి ప్రస్థాపన ప్రశ్నార్థకాలైన సందర్భాల్లో అనేక మార్లు తమ చిత్రాల ద్వారా తమ పాత్రల ద్వారా తెలుగు తేజాన్ని ఎర్రకోట బురుజులపై నిలిపిన ఈ అగ్రకథా నాయకీ నాయకులిద్దరూ దూరం కావడంతో తల్లడిల్లుతున్న తెలుగు సినీ కళామతల్లిని ఎవరు ఓదార్చగలరు? ●

**"ధర్మపత్ని'లో వేషం కోసమని వెళ్ళాను. భానుమతిగారు, శాంతకుమారి గారు అక్కడే ఉన్నారు. పుల్లయ్యగారు నన్ను పిలిచి "ఒరే నాటకాల వాడివి గనుక, ఏదైనా ఒక మంచి పద్యం చదవరా" అన్నారు. అప్పుడు నేను "ఇందుగలడందులేడని సందేహము వలదు" అని చదివాను. అప్పుడాయన "చాలు ఊరుకోరా. ఎప్పుడూ ఆ పద్యం తప్ప ఇంకోటి రాదు నీకు వెధవ లం...." అని తిట్టారు. ఒక్కసారి ఒళ్లు ఝల్లుమంది. ఈ తిట్టు ఎందుకనో నాలో బలంగా నాటుకుంది. 'అర్ధాంగి' చాత్రానికి కబురు పంపారు. ఆ 'లం' తిట్టు తిట్టద్దన్నాను. పుల్లయ్య నవ్వారు.**

జి.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

మందలో ఒకడిగా ఉండకు.
వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నించు.
- స్వామి వివేకానంద



# తెలుగుతనం ఎక్కడ?

ఆంధ్రదేశంలో తెలుగుకు కరువొచ్చింది. తెలుగు బోధించే విద్యాలయాలు తగ్గు ముఖం పట్టాయి. తల్లితండ్రులూ పెద్దగా ఆశక్తి చూపటం లేదు. మన తెలుగు భాషను మనమే నిరాదరిస్తున్నాం.

ఆంగ్ల భోధనా విధానంలో వున్న భావం చూడండి.

**టాం టాం బోరస్ ఆన్ సండే**
**టాం టాం స్కూల్ ఆన్ మండే**
**టాం టాం జాబ్స్ ఆన్ ట్యూస్ డే**
**టాం టాం మారేజ్ ఆన్ వెన్స్‌డే**
**టాం టాం రిటైర్డ్ ఆన్ థరస్ డే**
**టాం టాం డైడ్ ఆన్ ఫ్రైడే**
**టాం టాం బరీడ్ ఆన్ సాటర్ డే**

– పై పద్యం (రైం) అర్థం చూద్దామా? ఒక వ్యక్తి పుట్టడం, చదవడం, ఉద్యోగం, పెళ్ళి, ఉద్యోగ విరమణ, మరణించడం, సమాధి కావడం. ఈలాంటి విషయాలు బోధనలో పసిపిల్లలలో ఎటువంటి భావాలు కలుగచేస్తాయి. దీనిని ప్రత్యామ్నాయంగా మన తెలుగు పద్యం చూడండి.

**ఆదివారమునాడు అరటి మొలచింది.**
**సోమవారమునాడు సుడివేసి తిరిగింది.**
**మంగళవారమునాడు మారాకు వేసింది.**
**బుధవారమునాడు పొట్టి గెల వేసింది.**
**గురువారమునాడు గుబురులో దాగింది.**
**శుక్రవారమునాడు చూడగా పండింది.**
**శనివారమునాడు చకచకా గెలకోసి అందరికి పంచండి.**
**అమ్మాయి, అబ్బాయి అరటి పండ్లివిగో!**

పసివారి మనసులో ఈ తెలుగు పద్యం ఎంతటి జ్ఞాపక శక్తినని పెంచుతుందో గమనించారా!

అలాగే ఆంగ్లంలో
**రైన్ రైన్ గో అవే**
వస్తున్న వర్షాన్ని వద్దంటున్నాం. అదే మనం తెలుగులో
వానల్లు కురవాలి వరిచేలు పండాలి.
మా అమ్మ వండాలి, మా కడుపు నిండాలి
పిల్లల కోసం
**వానా వానా వల్లప్పా**
**చేతులు చాచు వల్లప్పా**– అంటూ వర్షంలో పాడతారు.

మనం మననం చేసినపుడు మన భాషకు, మన ప్రకృతికి గల అనుబంధం, అందువలన కలిగే ప్రయోజనాలు అర్థమవుతాయి. కాని మన పెద్దలందరికి ఇలాంటి విషయాలు అర్థం కావడం లేదు. ప్రపంచానంతటిని ఇంగ్లీషు భాష శాసిస్తోంది అని అనుకుంటున్నారు. యూరప్ దేశాలలోని చిన్న దేశాలవారు కూడా వారి మాతృభాషలోనే విద్యా బోధనను కలిగివున్నారని, కోటిమంది జనాభా వున్న వారు వారి భాషలోనే అంతర్జాతీయ సమావేశాలలో ప్రసంగిస్తారని మనలో ఎందరికి తెలుసు? చైనావారు చైనా భాషలోనే వారి చదువు, ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో చైనా ముందుంది. రష్యా దేశ ప్రధాని రష్యాలోనే మాట్లాడుతాడు. దానికి ఆయన సిగ్గు పడటంలేదు. అది వెనుక పడిన దేశము కాదు.



ఇంతకీ మనం మాట్లాడే ఇంగ్లీషు అమెరికాదా? బ్రిటనుదా? లేక ఫ్రెంచి వారిదా? అంత మాత్రాన ఇంగ్లీషు భాషపై ద్వేషాన్ని పెంచుకోమనటంలేదు, లేని పోని వ్యామోహంతో మాతృభాషను తక్కువ చెయ్యొద్దని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇప్పటికే మన మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్నాం. ఈ పరిణామాలు ప్రగతికి నిరోధకాలు కాగలవు, ఇది చరిత్ర చెపుతున్న కథనం, గుర్తించకపోతే ఎలా?!?

# సినీ వినీలాకాశంలో "దొరబాబు"

ఆయనది "బంగారు కుటుంబం"

ప్రేక్షకుల హృదయాలలో "ప్రేమనగర్" కట్టి "ప్రేమాభిషేకం" చేసిన "అందాలరాముడు".

మహిళాప్రేక్షకుల "దసరాబుల్లోడు".

మీరందరూ ఉన్ననూ అన్నపూర్ణ లేని లోటు లోటేనని "మేఘసందేశం" అందుకుని వెళ్ళిపోయాడు. అన్నపూర్ణపై ఆయనకున్న "ఆత్మబంధం" అటువంటిది.

ఆ "మరపురాని మనిషి" బహుదూరపు బాటసారికి మన నివాళులు అర్పిద్దాం.

